www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 14 డిసెంబర్ 2025
5
కాకినాడ

తాబేళ్ల సంరక్షణ కోసం వేట నిషేధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆలీవ్ రిడ్లీ సముద్ర తాబేళ్ల సంరక్షణ కోసం డిసెంబర్ నుంచి మే 2026 వరకు వేట నిషేధాన్ని విధించినట్లు ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్. వరప్రసాద్ తెలిపారు. శనివారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిషేధ సమయంలో వేట సాగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేట చేసే బోట్లు సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్‌బిఒ కె.మహేష్ మడ అడవుల విశిష్టత, వన్యప్రాణుల సంరక్షణ, సముద్ర తాబేళ్లు, ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒ సిహెచ్.ధనలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్

'ప్రయివేటు' బాదుడు

-పరీక్షలు, వైద్యం పేరుతో భారీ వసూళ్లు
-లక్షలు ఉంటేనే ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్యం
కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రయివేటు ఆసుపత్రులలో వైద్యం అంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వీటిని ఆశ్రయిస్తున్న తరుణంలో రూ.వేలల్లో గుంజుతున్నారు. రోగం స్థాయిని బట్టి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. ఇటీవల కాకినాడలోని పేరుగాంచిన ఓ ప్రయివేట్ ఆసుపత్రికి వెళ్లిన కాకినాడ రూరల్ రాయుడిపాలెంకి చెందిన ఒక రోగికి చేదు అనుభవం ఎదురైంది. రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి వెళితే సాధారణ కట్టుకి బదులు ఆపరేషన్ చేసి రూ.2 లక్షల వరకు బిల్లు వేశారని వాపోయారు. ఇంద్రపాలెంకు చెందిన మరొకరికి కూడా కాలు విరగగా కాకినాడలో మరో ఆస్పత్రికి ఇహెచ్ఎస్‌లో వైద్యం చేయించుకుందామని వెళ్లారు. తీరా అక్కడికి వెళ్లాక ఆపరేషన్ నిమిత్తం విరిగిన ఎముకలను కలుపుతూ వేసే ప్లేట్లు ఇహెచ్ఎస్ ద్వారా వచ్చేవి నాశిరకంగా ఉంటాయని చెప్పడంతో చేసేదేమీ లేక ఆస్పత్రికి రూ.1లక్ష వరకూ డబ్బులు చెల్లించారు. ఇలా అవసరం లేకున్నా రోగుల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ పలు ప్రయివేటు ఆసుపత్రుల యాజమాన్యాలు జేబులు ఖాళీ చేస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వాసుపత్రులకు వెళుతుంటే ప్రాణాలు పోతున్నాయన్న కారణంతో సామాన్యులు ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. ఇటీవల కాకినాడ జిజిహెచ్‌లో రెండు సందర్భాల్లో ఇద్దరు మృతి చెందారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు పిహెచ్‌సిలో వైద్యుల అందుబాటులో లేక ఓ వ్యక్తి మృతి చెందాడు. ఇలా అనేక సందర్భాలలో ప్రభుత్వాసుపత్రులలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయివేటు ఆసుపత్రులకు వెళుతున్న పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను మెరుగు పరచాల్సిన కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. కొత్తగా కట్టబోయే మెడికల్ కాలేజీలను సైతం ప్రయివేటు నిర్వహణకు అప్పగించాలని చూస్తోంది. దీంతో సామాన్యులకు వైద్యం మరింత దూరం కానుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతుంది. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తుంది. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రయత్నం చేస్తుంది.

ఒపి ఫీజు నుంచి మొదలుకొని...

జిల్లాలో 800 పైనే ప్రయివేటు ఆస్పత్రులున్నాయి. రిజిస్ట్రేషన్ కాని ఆస్పత్రులు మరో 200 పైనే ఉన్నాయి. అలాగే ల్యాబ్‌లు 500 వరకూ ఉండగా అనధికారికంగా మరో 500 నడుస్తున్నాయని అంచనా. పలు ప్రయివేటు ఆస్పత్రులు ఒపి ఫీజు రూ.500 వసూలు చేస్తున్నాయి. అత్యవసరం అయితే రూ.2 వేలు తీసుకుంటున్నారని రోగులు చెబుతున్నారు. ఏదైనా రోగం అని వెళితే అవసరం లేకున్నా రూ. వేలల్లో మందులు రాస్తున్నారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో ధరల పట్టిక, సేవలు, వైద్యుల వివరాలను నోటీసు బోర్డులో విధిగా ప్రదర్శించాలని నిబంధనలు ఉన్నాయి. కానీ పలు ఆసుపత్రులలో ఇటువంటి బోర్డులు ఎక్కడా కనిపించడం లేదు. పలు ఆస్పత్రులు రోగి అడ్మిట్ అయితే రోజుకో రకంగా డబ్బులు వసూలు చేస్తున్నాయి. రోగి వారి వెంట ఉండే వారికి రూమ్‌కి రోజుకి రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకూ గుంజుతున్నారు. ఐసియుకి రోజుకు రూ.10 వేలు వసూలు చేస్తున్నారు. ట్రీట్‌మెంట్, మందులకి అదనంగా పిండుతున్నారు. ఆస్పత్రిలోనే సొంతంగా మందులు అమ్మకాలు నిబంధనలకు విరుద్ధంగా జరుపుతున్నారు. రూ. వెయ్యి విలువగల మందులు రూ.5 వేలు నుంచి రూ.8 వేలు వరకు వసూలు చేస్తుండడం విస్మయాన్ని కలిగిస్తుంది.

ఎమర్జెన్సీ సేవలకు రూ. లక్షల్లో..

ఎమర్జెన్సీ వైద్య సేవలు అంటేనే రూ. లక్షలు సమర్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రోడ్డు ప్రమాదాలు, గుండె నొప్పులు తదితర తక్షణ వైద్య సేవలకు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అత్యవసర వైద్య సేవల వైద్యునికి ఒక రకం ఫీజు, స్కానింగ్‌లు, ఖరీదైన ఇంజక్షన్లు, మందులు, రక్త పరీక్షలు, సర్జరీలు ఇలా లక్షల్లో బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ప్రయివేటు ఆసుపత్రులపై పూర్తిస్థాయిలో నియంత్రణ లేకపోవడంతోనే వారు ఇష్టారాజ్యంగా సొమ్ములు వసూలు చేస్తున్నారు.

చిన్న రోగానికి పెద్ద వైద్యం

ఏదైనా ప్రయివేట్ ఆసుపత్రికి చిన్న రోగమని వెళితే భారీగా సొమ్ములు వసూలు చేసుకునేందుకు పెద్ద స్థాయిలో వైద్యం అందిస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. జ్వరం అని వెళుతుంటే వివిధ టెస్టులు చేయించుకోవాలని వైద్యులు చెప్పడంతో తప్పని పరిస్థితుల్లో కొందరు రూ.వేలు చెల్లించి మరీ రోగ నిర్ధరణ పరీక్షలు చేయించుకుంటున్నారు. డెంగీ పరీక్షల పేరుతో రూ.1500 నుంచి రూ.3 వేలు వరకు చెల్లించుకుంటున్నారు. ఇక మలేరియా, టైఫాయిడ్ పరీక్షలకు రూ.2 వేలు వరకూ ఖర్చు చేయాల్సి వస్తుంది. జ్వరంతో బాధపడుతున్న వారి అమాయకత్వం, వారి అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అవసరం లేని పరీక్షలు సైతం చేస్తూ అధిక ఫీజులను దండుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పర్యవేక్షణ పెంచాలి

ప్రయివేటు ఆసుపత్రులు, ల్యాబ్‌లపై జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారుల పర్యవేక్షణ మరింత పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల సంబంధిత అధికారులు తునిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి నరసింహనాయక్ పర్యవేక్షణలో ఆస్పత్రులు, ల్యాబ్‌లలో రికార్డులను పరిశీలించారు. శ్రీలక్ష్మీ జనరల్ ఆస్పత్రి, అంకారెడ్డి డెంటల్ క్లినిక్, దుర్గాప్రసాద్ డయాబెటిక్ కేర్ సెంటర్, లీలా నర్సింగ్ హోమ్, సురేష్ ఆస్పత్రి, రవితేజ క్లినికల్ ల్యాబ్‌లలో తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జ్యోతి డయాగ్నోస్టిక్స్ సెంటర్‌ను సీజ్ చేశారు. లైసెన్సులు ఉన్నా రెన్యువల్ చేసుకోకుండా పలు ఆస్పత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, వారికి నోటీసులు జారీ చేశామని చెప్పారు. అనుమతులు తీసుకున్న ప్రాంతంలోనే ఆస్పత్రులు, ల్యాబ్‌లు నడపాలని స్పష్టం చేశారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కురసాల

పిపిపి విధానాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రయివేటీకరణ చేయడాన్ని రద్దు చేయాలని అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానికంగా ప్రయివేటు ఫంక్షన్ హాల్లో అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం సిపిఐ నాయకుడు తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం, కాంగ్రెస్, వైసిపి, ఆమ్‌ఆద్మీ, బిఎస్‌పి, జై భీమ్‌పార్టీ, ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని ఖూనీ చేయొద్దని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయవద్దని డిమాండ్ చేశారు. వైద్య రంగాన్ని పిపిపి పేరుతో ప్రయివేటీకరణ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సిపిఎం నాయకులు దువ్వా శేషుబాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలోని 10 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పిపిపి విధానంలో ప్రయివేటీకరించాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం జిఒ నెంబర్ 590ను జారీ చేసిందన్నారు. వెంటనే ప్రభుత్వం ఆ జిఒను ఉపసంహరించుకోవాలని, మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పిపిపి విధానాన్ని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలకు విరుద్ధంగా సామాజిక వర్గాల అభ్యున్నతికి భంగం కలిగించే చర్యని అన్నారు. మాజీ ఎంపి వంగా గీత మాట్లాడుతూ మెడికల్ కాలేజీల పిపిపి విధానం వల్ల ప్రభుత్వ భూములు భవనాలు కాలేజీల ఆసుపత్రులు దాదాపు 60 ఏళ్లపాటు ప్రయివేటు సంస్థల చేతుల్లోకి వెళ్లిపోతాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.సత్యానందరావు మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా మెడికల్ కళాశాలను పిపిపి పేరుతో ప్రయివేటీకరణ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ రియాజ్ మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కు అని, ఏ దేశంలోనైనా విద్యా, వైద్యం ప్రభుత్వం చేతిలోనే ఉందన్నారు. జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజా ఆరోగ్య రంగాన్ని చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, మాజీ మేయర్ ఎస్ఎస్.శివప్రసన్నసాగర్, కుడా మాజీ ఛైర్‌పర్సన్ చంద్రకళ దీప్తి, ప్రజాసంఘాల నాయకులు పలివెల వీరబాబు, కిర్ల కృష్ణారావు, చొల్లంగి వేణుగోపాల్, మాదిరెడ్డి గణేష్‌బాబు, పరస సురేష్‌కుమార్, జి.రవికుమార్, తాళ్లూరి రాజు, బొబ్బిలి శ్రీనివాసరావు, గాంధీ, చింతపల్లి సుబ్బారావు, పెద్దింశెట్టి రామకృష్ణ, సాకా రామకృష్ణ, నక్క శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నేత శేషబాబ్జి

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - పెద్దాపురం, ఏలేశ్వరం

ప్రతి కుటుంబంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శనివారం మండలంలోని చంద్రమాంపల్లి గ్రామంలో నాలుగు గ్రామాల ప్రజలకు మంజూరైన పిఎం ఉజ్వల ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు ఆయన గ్యాస్ సిలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలు, సంస్కరణలు ప్రజలకు మేలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మొయిళ్ళ కృష్ణమూర్తి, మండల టిడిపి మాజీ అధ్యక్షులు కొత్తిమ్ వెంకటశ్రీనివాసరావు, భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి ముమ్మిడి శ్రీను, నాయకులు రేలంగి బుజ్జి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేలంగి వెంకట్రావు, రాసంశెట్టి బాపిరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ మొయిళ్ళ వెంకటేశ్వరరావు, పలని సత్తిబాబు, పెంకే సత్తిబాబు పాల్గొన్నారు. అలాగే ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాలకు చెందిన 500 మంది మహిళలకు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ ఉచిత గ్యాస్ సిలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మేడిశెట్టి సూర్యకిరణ్, కొమ్ముల కన్నబాబు, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, జ్యోతుల పెదబాబు పెంటకోట మోహన్, బూరయ్య పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో సిలెండర్లను ఇస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

సిఐటియు మహాసభ విజయవంతానికి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం, ప్రత్తిపాడు

ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని శనివారం సిఐటియు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారి సిఐటియు అఖిలభారత మహాసభ జరుగుతుందన్నారు. జనవరి 4వ తేదీన విశాఖ ఆర్‌కె బీచ్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, గడిగట్ల సత్తిబాబు, టిఎల్.పద్మావతి, జాగారపు సూర్యకుమారి, స్నేహలత, సావిత్రి, భాను, రత్నం, లక్ష్మి, సత్య, రొంగల సుబ్బలక్ష్మి, మాగాపు నాగు, సిరపరపు మరిడియ్య, తైనాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్తిపాడులోని సిహెచ్‌సి వద్ద సిఐటియు ఆల్ ఇండియా మహాసభ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4 వరకూ విశాఖపట్నంలో జరుగుతున్న ఈ మహాసభలో భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికను రూపొందిస్తారని అన్నారు. 4న ఆర్‌కె బీచ్‌లో జరిగే బహిరంగ సభలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల నాయకులు నిట్ల శ్రీను, గంజి కామేశ్వరరావు, సుందరావు, సేనపతి నాగసత్యవతి, పి.అనంతలక్ష్మి, ఆర్.నాగలక్ష్మి, సత్తిబాబు, కె.నాగేశ్వరరావు, సూరిబాబు, హరీష్, కె.జానకి, గనికమ్మ పాల్గొన్నారు.

పెద్దాపురంలో ప్రచారం చేస్తున్న సిఐటియు నాయకులు

లోక్ అదాలత్‌లో 1012 కేసుల పరిష్కారం

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 1012 కేసులు పరిష్కారం అయ్యాయి. 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్ దోహదం చేస్తున్నాయన్నారు. అదాలత్‌లో పరిష్కారమైన కేసులపై అప్పీల్‌కి వెళ్లే మార్గం ఉండదన్నారు. ఆయా బెంచ్‌లకు 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి, సీనియర్ సివిల్ జడ్జి ఎం.బాబు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.విజయరామేశ్వరి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.వెంకట అపర్ణ నేతృత్వం వహించారు. ఎంబిఒపి 25 కేసులు, సివిల్ 23 కేసులు, క్రిమినల్ 45 కేసులు, ఎన్ఐ యాక్ట్ 6 కేసులు, ఎక్సైజ్ 21, ఎస్‌టిసి 845, అడ్మిషన్స్ 47 కేసులు మొత్తం 1012 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, ఎపిపి బి.లక్ష్మణదొర, ఎజిపి మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - సామర్లకోట

సమగ్ర శిక్షలో పనిచేసే క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్స్ సమస్యల పరిష్కారం కోరుతూ 15న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని అసోసియేషన్ జిల్లా మీడియా సలహాదారు ఏ. వీర్రాజు, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎం.శ్రీనివాస్ కోరారు. శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, దూర ప్రాంతాల బదిలీలు ఆపాలని, హెచ్‌ఆర్ పాలసీ, మినిమం టైమ్ స్కెల్ అమలు చేయాలని, తదితర డిమాండ్ల సాధన కోసం ధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో మండల నాయకులు కె.ఉమా మహేశ్వరరావు, తనూజ, నాగమణి పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తూర్పు కాపుల సమస్యలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు, ఏలేశ్వరం

తూర్పు కాపుల సమస్యలను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. ఏలేశ్వరానికి చెందిన తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు ఎంఎల్ఎను శనివారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఏలేశ్వరంలో తూర్పు కాపులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, రాంబాబు పాల్గొన్నారు. ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో తూర్పు కాపులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణస్వామి మాట్లాడుతూ తూర్పు కాపులకు బిసిడి సర్టిఫికెట్లతో పాటు ఒబిసి సర్టిఫికెట్లు ప్రభుత్వం మంజూరు చేసేదన్నారు. గత ఆరు సంవత్సరాల నుంచి తూర్పు కాపులకు ఒబిసి సర్టిఫికెట్లు నిలుపుదల చేయడం వలన అనేకమంది విద్యార్థులు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.గోపాలకృష్ణ, జె.వీరబాబు, బి.శ్రీను, ఎస్.గోపి పాల్గొన్నారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి - గండేపల్లి

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి సౌజన్యంతో నిర్వహించిన అటల్ ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఆఫ్‌లైన్ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం బిఎస్ఎన్ఎల్ రాజమహేంద్రవరం పారిశ్రామిక సందర్శన జరిగింది. ముగింపు కార్యక్రమంలో జెఎన్‌టియు నర్సాపురం ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావు పాల్గొని ఉపాధ్యాయులకు చక్కటి దిశా నిర్దేశం చేశారు. ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్ మాట్లాడారు. దేశంలో ప్రముఖ ఎన్ఐటిలు, ట్రిపుల్ ఐటిలు, విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, పారిశ్రామిక నిపుణులు 6జి వైర్‌లెస్ కమ్యూనికేషన్‌లో తాజా సాంకేతిక పరిణామాలు, పరిశోధన అవకాశాలపై వివరించారు. కోఆర్డినేటర్లు డాక్టర్ ఆర్‌వివి.కృష్ణ, డాక్టర్ ఆర్.అనిల్‌కుమార్, డిప్యూటీ ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. డాక్టర్ సిహెచ్.శ్రీనివాసరావును ఆదిత్య యూనివర్సిటీ సత్కరించి జ్ఞాపకను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ వైకెఎస్.సుబ్బారావు, డీన్ అకడమిక్ డాక్టర్ పిఎస్‌విఎస్.రవికుమార్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

అతిథులతో ప్రోగ్రామంలో పాల్గొన్న అధ్యాపకులు

చర్చి నిర్వహణకు అనుమతి తీసుకోవాలి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక కొత్తపేట ఏరియాలో రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదం ఇరువర్గాల సమ్మతితో సద్దుమణిగింది. ఇరువర్గాల చర్చల అనంతరం క్రిస్మస్ వేడుకలు సందర్భంగా పాస్టర్ల విజ్ఞప్తి మేరకు కొత్తపేట చర్చిలో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి వీలు కలిగింది. శనివారం ఆర్‌డిఒ మల్లిబాబు, తహశీల్దార్ రామ్‌కుమార్ మాట్లాడుతూ ఎటువంటి సౌండ్ స్పీకర్లు పెట్టుకోకుండా సౌండ్స్ చేయకుండా మూడు నెలలు ఇంటి లోపలే ప్రార్థనలు నిర్వహించుకోవాలని, అనంతరం చర్చి అనుమతులు తీసుకోవాలని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఏమైనా చేసిన చర్యలు తప్పవన్నారు.

బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

కాకినాడ జిల్లాకు మల్లాడి సత్యలింగం నాయకర్ జిల్లాగా నామకరణం చేయాలని నేడు కాకినాడలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సాధన సమితి నాయకులు వైదాడి నూకరాజు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఎంఎస్ఎన్ చారిటీస్ సమీపంలో ఈ బహిరంగ సభ జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు, పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

ఎంఎల్ఎను కలిసిన దేవస్థానం ఇఒ

ప్రజాశక్తి - జగ్గంపేట

అన్నవరం దేవస్థానం ఇఒ వి.త్రినాథరావు ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయనకు శేషవస్త్రం కప్పి, ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట సిసి మోహన్ ఉన్నారు.

విలేకరి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - కోటనందూరు

స్థానిక విలేకరి లెక్కల శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో లెక్కల శ్రీనివాస్ మృతి చెందారు. ఈ నేపథ్యంలోనే శనివారం ఆయన విలేకరి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో ఎంపిపి లగుడు శ్రీనివాస్, సొసైటీ మాజీ ఛైర్మన్ గొర్ల రామచంద్రరావు, నాయకులు లెక్కల భాస్కర్, మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

వల్లభునికి రూ.2.34 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో ఉన్న శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు రూ.2.34 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఇఒ వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,42,290, అన్నదాన విరాళాల ద్వారా రూ.67,143, కేశఖండన ద్వారా రూ.5329, తులాభారం ద్వారా రూ.300, లడ్డు ప్రసాదం ద్వారా రూ.19,635 వెరసి రూ.2,34,688 లు ఆదాయం సమకూరిందని తెలిపారు.

కార్టూ'నిజం'

బ్రాంచ్ కెనాల్‌కు సకాలంలో సాగు నీరు

ప్రజాశక్తి - సామర్లకోట

పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ఆయకట్టుకు రబీ సాగు నిమిత్తం సకాలంలో నీరు అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్ తెలిపారు. శనివారం సామర్లకోట లాకుల వద్ద నీటి లెవెల్స్‌ను పరిశీలించిన ఆయన, లెవెల్స్ పెంచేందుకు హుస్సేన్‌పురం బ్రిడ్జి నుంచి సామర్లకోట లాకుల వరకు ఉన్న గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలని డిసి ఛైర్మన్ కొప్పిరెడ్డి వీరాస్వామికి సూచించారు. అలాగే సామర్లకోట హెడ్ 0 నుంచి 4 ఆర్ వరకు, సైఫాన్ వద్ద గుర్రపు డెక్క తొలగింపు పనులను సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా వెంటనే చేపట్టాలన్నారు. 2 ఆర్ రెగ్యులేటర్ వద్ద బల్లకట్టు మరమ్మతులు చేపట్టాలని సామర్లకోట నీటి సంఘం అధ్యక్షులు ముసిరెడ్డి రాంబాబుకు సూచించారు. నీటి నియంత్రణ, పంపిణీపై ఐడిసి పంపింగ్ స్కీం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని, ఆయకట్టుకు సకాలంలో సాగు నీరు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ సంతోష్‌కుమార్, డిసి కొప్పిరెడ్డి వీరాస్వామి, నీటి సంఘం అధ్యక్షులు, లాక్ సూపరింటెండెంట్లు, లష్కర్లు, రైతులు పాల్గొన్నారు.

పిబిసి కాలువను పరిశీలిస్తున్న సునీల్‌కుమార్

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

పెద్దాపురం : స్థానిక జవహర్ నవోదయ విద్యాలయలో 6 వ తరగతి ప్రవేశానికి శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 7140 మంది దరఖాస్తు చేసుకోగా 6034 మంది పరీక్షకు హాజరయ్యారని నవోదయ ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 32 సెంటర్లలో ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

యూరియా కార్డులను అందజేస్తున్న ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ

కార్డు ఉంటేనే ఎరువులు

ప్రజాశక్తి - జగ్గంపేట

కార్డు ఉన్న వారికే ఎరువులు విక్రయించడం జరుగుతుందని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. శనివారం స్థానిక కో-ఆపరేటివ్ సొసైటీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎరువుల గోడౌన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ శాఖ జగ్గంపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర వ్యవసాయశాఖ ఎరువుల కార్డులు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపిపి అత్తులూరి నాగబాబు, ఆత్మ కమిటీ ఛైర్మన్ పైడిపాల సూరిబాబు, సొసైటీ ఛైర్మన్లు బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లెబ్బు, త్రీ మెన్ కమిటీ సభ్యులు నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్, టిడిపి నాయకులు దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వ్యవసాయ శాఖ ఎడి జి.శ్రీనివాస్, సిఇఒ పాఠంశెట్టి అప్పలరాజు, ఎఒ ఎస్. నరసింహం పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మిక లోకం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్మిక లోకం కదం తొక్కింది. సహకార సంఘాల జెఎసి పిలుపుతో ఉద్యోగులు, సిబ్బంది చేపట్టిన ఆందోళనలు మిన్నంటాయి. ఉద్యోగ భద్రత, జిఒ నెం.36 అమలు, సొసైటీలలో లాభ నష్టాలతో సంబంధం లేకుండా సిబ్బంది వేతనాలు, తదితర సమస్యలతో ఉద్యోగులు చేపట్టిన నిరసన విజయవంతం అయింది. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ హక్కుల సాధన కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట చేపట్టిన నిరసనలు మిన్నంటాయి. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఉద్యోగులు, కార్మికులకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయి. అయితే అధికారం చేపట్టి 18 నెలలు గడిచినా ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు నిరసనల రూపంలో ప్రభుత్వ తీరును ఎండగట్టారు. లేబర్ కోడ్‌లకు అనుగుణంగా పనిగంటలు మార్పుతో కార్మిక లోకం మరింత భగ్గుమంటోంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో జనవరి 4న జరగబోయే సిఐటియు అఖిల భారత మహాసభపై సర్వత్రా చర్చ ప్రారంభమైంది. భవిష్యత్తు పోరాటాలకు కార్య చరణపై ఉద్యోగులు, కార్మికులలో ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా రాజమహేంద్రవరంలో నిర్వహించిన రెడ్‌మార్చ్ విజయవంతం కావటంతో అధికార పార్టీ ముఖ్యనాయకులలోనూ చర్చ మొదలైంది.

అందరి చూపూ ఎన్నికల వైపే

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఎన్నికపై సర్వత్రా చర్చ మొదలైంది. గోదాలవరి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం తేదీలను ఖరారు చేసిన విషయం విధితమే. అయితే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల దిశగా అడుగులు పడుతున్నాయి. రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు

సాంకేతిక కారణాలను సాకుగా చూపిస్తూ గత వైసిపి పాలకులు వాయిదా వేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో నూతన పాలకవర్గం ఏర్పాటు అవుతుందని ఆశించినప్పటికీ ఆచరణలో అమలు కాలేదు. ప్రస్తుతం నగరాన్ని పుష్కరాలకు ముస్తాబు చేయాల్సి ఉంది. నగరంలో రహదారుల విస్తరణ తోపాటు, యాత్రికులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించే దిశగా అడుగులు వేయాల్సి ఉంది. అయితే ఇప్పటికి బాలారిష్టాలు వెంటాడుతు న్నాయి. ఈ సమస్యను చక్కదిద్దేందుకు నూతన పాలకవర్గం ఏర్పాటైతే కొంత ఊరట లభించే అవకాశం ఉందని ప్రజలు ఆశిస్తున్నారు.

విద్యార్థులలో పరీక్షల ఫియర్

విద్యార్థులలో పరీక్షల ఫియర్ మొదలైంది. పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు జరుగుతున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో గత రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విధితమే. ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆందోళనల స్క్రబ్ టైఫస్

స్క్రబ్ టైఫస్ ఆందోళనకు గురి చేస్తోంది. ఇప్పటికే కాకినాడలో పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. తాజాగా తూర్పుగోదావరి జిల్లాలోనూ 4 కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే వైద్య ఆరోగ్యశాఖ అధికార యంత్రాంగం ఐసోలేషన్‌లో ఉంచి వైద్య సేవలందిస్తోంది. అయితే రక్త పరీక్షల నిర్వహణలో ఆలస్యమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ఉన్నతాధికారులు చొరవ చూపించాలి.

నేరాలు ఘోరాలు

కోడిపందేల శిబిరంపై దాడి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ఉచ్చిలి గ్రామం శివారు గౌతమి గోదావరి ఏటిగట్టు దిగువున శనివారం కోడి పందేల శిబిరంపై రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎస్.రాము తన సిబ్బందితో దాడి చేసి 40 కోడిపుంజులతో పాటు రూ.6 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలు నిర్వహిస్తున్న 10 మందిని అదుపులో తీసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 37 మందికి జరిమానా

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 37 మందిపై కేసు నమోదు చేసి శనివారం కోర్టుకు హాజరుపర్చగా జరిమానా విధించినట్లు సిఐ వైఅర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. గండేపల్లిలో ఎస్ఐ శివ నాగబాబు 16 మందిపై, జగ్గంపేట ఎస్ఐ టి.రఘునందన్‌రావు 18 మందిపై, కిర్లంపూడి ఎస్ఐ జి.సతీష్ ముగ్గురిపై కేసు నమోదు చేశారన్నారు. ఈ 18 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున న్యాయమూర్తి జరిమానా విధించారని అన్నారు. మిగిలిన 19 మందికి మూడు రోజులపాటు జైలు శిక్ష విధించగా వారిని పెద్దాపురం సబ్ జైలుకు తరలించామన్నారు.

బాస్కెట్ బాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలోని గొల్లలమామిడాడ డిఎల్.రెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం ఉదయం ఆదికవి నన్నయ యూనివర్శిటీ బాస్కెట్ బాల్ టోర్నమెంటు కమ్ సెలక్షన్స్ నిర్వహించారు. శనివారం, ఆదివారం ఈ టోర్నమెంట్ నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సబ్బెళ్ల శివన్నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డిఆర్‌కె.రెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందుతామ న్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సబ్బెళ్ల శివన్నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గొల్లలమామిడాడ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు మేడపాటి రామచంద్రారెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాసరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.త్రివేణి, ఆదికవి నన్నయు యూనివర్శిటీ స్పోర్ట్స్ బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ, సెలక్షన్ కమిటీ పరిశీలకులు డాక్టర్ ఎంవిఎస్ఎస్ఎన్.మూర్తి, సెలక్షన్ కమిటీ సభ్యుడు డాక్టర్ బి.బాపిరెడ్డి, న్యాయవాది మండ రాజారెడ్డి ,టోర్నమెంట్ కన్వీనర్ పి.లోవరాజు పాల్గొన్నారు. మొత్తం పది జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నాయి.

సమావేశాలకు హాజరైతేనే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - జగ్గంపేట

ప్రజా ప్రతినిధులు సమావేశాలకు హాజరైనప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిపి అత్తులూరి నాగబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచులు 16 మందికి 8 మంది, 21 మంది ఎంపిటిసిలకు 10 మంది హాజరు కావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ రాంజీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జలజీవన్ మిషన్ పనులు ఎక్కడిక్కడ ఎందుకు నిలిచిపోయాయని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించే గృహ రుణాలు అర్హులందరికీ అందించాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు. గృహాలు నిర్మించు

సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ

కునేవారు ఎంత మంది ఉన్నా వారి వివరాలు నమోదు చేయించాలని సూచించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ ఎవిఎస్.చంద్రశేఖర్ 2025 - 26 సవరణ బడ్జెట్ ను, 2026 - 27 బడ్జెట్‌ను ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి ఒమ్మి బిందుమాధవి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, జగ్గంపేట, రాజపూడి సొసైటీ ఛైర్మన్‌లు బుర్రి సత్తిబాబు, ఉప్పలపాటి బుల్లబ్బు, సర్పంచ్ బుసాల విష్ణుమూర్తి, ఎంపిటిసి దొడ్డ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ లిటరసీ సెంటర్ వెబ్‌సైట్ ప్రారంభం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న సునీల్‌కుమార్

వాటర్ లిటరసి సెంటర్ వెబ్‌సైట్‌ను గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ మురలశెట్టి సునీల్‌కుమార్ శని వారం పిఠాపురం కార్యాల యంలో ప్రారంభించారు. డిసిఎం పవన్ కల్యాణ్ స్ఫూర్తితో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా సేవ్ గోదావరి పేరుతో వాటర్ లిటరసి పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభించామని సునీల్‌కుమార్ అన్నారు. భవిష్యత్ తరాలకు సాగు నీరు, సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి నీటి అక్షరాస్యత ఒక శక్తివంతమైన సాధనమన్నారు. నీటి సంరక్షణ, స్థిరమైన పద్ధతులు, నీటి నిర్వహణపై అవగాహన కల్పించడం, నీటికొరత, కాలుష్యం, నదులు, భూగర్భ జలాలను రక్షించడంపై అవగాహన పెంచడం ఈ సెంటర్ లక్ష్యమన్నారు. ట్రైనింగ్స్ వివరాలు, రిజిస్ట్రేషన్, అవగాహనా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వాలంటీర్స్ రిజిస్ట్రేషన్, నీటి కాలుష్యం అక్రమ డంపింగ్, ఆక్రమణలు వంటి సమస్యలు www.savegodavari.com వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే విధంగా రూపొందించామన్నారు.

వల్లభుని దర్శించుకున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతిలో ఉన్న శృంగార వల్లభస్వామిని శనివారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, యువ నాయకుడు రంగనాగ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలు అనంతరం వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మొయిళ్ళ సంధ్య, మొయిళ్ళ కృష్ణమూర్తి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు అందించండి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్మార్ట్ ఫోన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాలని ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. శనివారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఒ ఎం.పూర్ణిమ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు 190 స్మార్ట్ ఫోన్లను ఎంఎల్ఎ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేలైన సర్వీసులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బిందుమాధవి, సర్పంచ్ విష్ణుమూర్తి, నాయకులు కొత్త వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన విరమించేది లేదు

ప్రజాశక్తి - యానాం

నష్టపోతున్న నాలుగు గ్రామాల ప్రజలకు పరిహారం ఇచ్చేవరకు ఆందోళన విరమించేదే లేదని దరియాలతిప్ప, బాలయోగి కోలనీ, సితారామనగర్, దొమ్మేటిపేట గ్రామస్థులు ప్రకటించారు. పరిహారం కోసం చేస్తున్న ఆందోళన శనివారానికి 61వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ఆగస్టు 22వ తేదీన ఒఎన్‌జిసి పైప్ లైన్ లీకైన ఘటన జరిగినప్పటి నుంచి గ్రామస్తుల్లో తీవ్ర భయాందోళన కలుగుతుందని వాపోయారు. చమురు సంస్థల కాలుష్యం వల్ల స్థానికంగా ఉన్న నాలుగు గ్రామాల ప్రజలకు అనారోగ్యం సమస్యలతో ఆసుపత్రిలు చుట్టూ తిరిగి సతమతమవుతున్నామన్నారు. ఆరు డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చమురు సంస్థలు తక్షణమే తమ సమస్యలు పరిష్కరించి డిమాండ్లు ఒప్పుకుని పరిహారం విడుదల చేయాలని అన్నారు. ఇప్పటివరకు చర్చలకే పరిమితమయ్యారే తప్ప సమస్యలు పరిష్కారంలో చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చమురు సంస్థలు విడుదల చేసే సిఎస్ఆర్ నిధులను నాలుగు గ్రామాల అభివృద్ధికి వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్ల చంద్రరావు, తిరుకోటి నాగేశ్వరరావు, మెల్లం చిన్న, సబ్బతి శ్రీనివాస రావు, సబ్బతి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

వందేమాతరం నాణెం సేకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

సేకరించిన వందేమాతరం నాణెం

బెంగాలీ కవి బకింగ్ చంద్ర చటర్జీ వందేమాతరం స్వాతంత్రోద్యమ గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రిజర్వు బ్యాంకు నుంచి విడుదలైన వందేమాతర నాణెంను పెద్దాపురం సీ ఫుడ్స్ ఉద్యోగి బి.హరి సేకరించారు. పురాతన నాణాలను సేకరించే హరి ఈ వందేమాతర నాణాన్ని సేకరించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ నాణెం అపురూప నాణాల జాబితాలో చేరిందన్నారు. ఈ సందర్భంగా హరిని పట్టణానికి చెందిన నాణేల సేకరణకర్త తాళ్లూరి కామేశ్వరరావు, పెద్దాపురం చారిత్రక పరిశోధకుడు వంగలపూడి శివకృష్ణ అభినందించారు.

15న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెద్దాపురం: ఆర్‌డిఎస్ఎస్ లైన్ పనుల్లో భాగంగా 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలోని ఇండస్ట్రియల్ వినియోగదారులకు, ఫేజ్-1, ఫేజ్ -3, ఎడిబి రోడ్డు, పామ్ టెక్ ఫీడర్‌పై ఉన్న పరిశ్రమలకు అంతరాయం కలుగుతుందన్నారు.

నగర అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ

నగర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. శనివారం స్థానిక సరోవర్ పోర్టుకో హోటల్‌లో నగర ప్రముఖులు, మేధావులు, వ్యాపార వర్గ నేతలు, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, ట్రాఫిక్, రోడ్, డ్రయినేజీ వ్యవస్థ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ప్యారడైజ్ సిటీగా పిలవబడే కాకినాడ నగరాన్ని రాబోయే కాలంలో మరింత అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎన్‌వి.సత్యానారాయణ, డాక్టర్ వాడ్రెవు రవి, డాక్టర్ ఆనంద్, బాదం సుందరరావు, గాదం మహేష్, ఇంజనీర్ రాజశేఖర్, చోడే అనిల్, నెక్కంటి శ్రీనివాస్, మల్లిపూడి వీరు, ఎంహెచ్ఒ పృథ్వీచరణ్, ట్రాఫిక్ సిఐ రమేష్, పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుక

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక సెంటినరీ బాప్టిస్ట్ సంఘంలో సామర్లకోట ఫీల్డ్ కౌన్సిల్ క్రిస్మస్ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. ఫీల్డ్ కౌన్సిల్ అధ్యక్షులు కె.సంజీవరావు ఆధ్యర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్‌మోజెస్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి జి.మోజెస్ కుమార్, వైసిపి నాయ కులు దవులూరి సుబ్బారావు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

15న చలో కలెక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం జడ్.రాగం పేటలో సీలింగ్ భూమిని జడ్.రాగంపేట, నీలాద్రిరావుపేట గ్రామాల పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలనే డిమాండ్‌తో సోమవారం నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని ఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం జడ్.రాగంపేట గ్రామంలో ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సమావేశం జరిగింది.

పాస్‌పోర్టు పోయినది

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట, కోట బజార్, డోర్ నెం.2-11-18 నివాసి అయిన ఇంజేటి దుర్గ నేను ముంబై నుండి సామర్లకోట వస్తుండగా రైలు ప్రయాణంలో నా పాస్‌పోర్టు పోయినది. నా పాస్‌పోర్టు నెంబర్: ఎక్స్9994872 కావున ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరని కోరుచున్నాను.

ఇంజేటి దుర్గ
C/o.జయరావు, డోర్ నెం.2-11-18,
కోట బజార్, సామర్లకోట-533440.
సామర్లకోట మండలం. కాకినాడ జిల్లా.
సెల్.7021626462

దస్తావేజు పడి పోయినది

పెద్దాపురం పట్టణం మంగళవారపు పేటకు చెందిన మహమ్మద్ ఇక్బాల్ ఖురేషీ తండ్రి మహమ్మద్ ముర్తుజా(లేటు) తెలియజేయునది ఏమనగా నాకు పెద్దాపురం ఆటోనగర్‌లో 15-1-18/ఎ నెంబరు గల పెంకు ఇల్లు కలదు. ఈ ఇంటికి సంబంధించిన దస్తావేజు నెంబరు 3575/2015 జిరాక్స్ నిమిత్తం ది.01-12-2025న పెద్దాపురం మెయిన్ రోడ్‌లో తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మహమ్మద్ ఇక్బాల్ ఖురేషీ
S/o.మహమ్మద్ ముర్తుజా, డోర్‌నెం.15-9-8,
మంగళవారపు పేట పెద్దాపురం,
కాకినాడజిల్లా, సెల్.9908736502

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No.62/2011 O.S.No.83/2005
Between :-
Kotak Mahindra Bank, Kakinada, rep.by. it'sManager ...DHR/వాది
Vs
పెనుమత్స జగ్గరాజు & వగైరాలు
JDR's/ప్రతివాదులు
పై నెంబరు డిక్రీ ప్రకారం వాది/ Dhr's కు సదరు పైన చెప్పిన Jdr's వల్ల రావలసిన డిక్రీ బాకీ మొత్తమును రాబట్టుకొను టకు రెస్పాండెడ్స్/Jdr's తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-12-2025వ** తేదీన **ఉదయం10:30గంటల** లగాయతు వేలం వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి 1/4వ వంతు దరావత్తు సొమ్ముతో వేలం పాట పాడుకొనవచ్చును. వివరములకు Dhr/వాది గారి ప్లీడరును గాని శ్రీ కోర్టు వారి అమీనాని గానీ సంప్రదించి పాట షరతులను తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్తి వివరం
పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, పశువుల్లంక గ్రామం తాలూకు జి పల్లం ఆర్ ఎస్ నెం.163/5 లో పురా ఎ 0.69సెంట్లు
DHR Value: రు.4,00,000/-
అమీనా విలువ:రు.13,80,000/-
కళా వెంకట్రావు
అమలాపురం DHR తరపుఅడ్వకేట్,అమలాపురం
12-12-2025 సెల్: 9440147955

మహారాజశ్రీ 4వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
C.R.L.M.P.No.987/2025
M.C.No.63/2021
Between:-
1. Somireddy @ Nakka Durga Devi, W/o.Rambabu, Hindu, Aged 22years, House Wife resident of Door No.68-23-2, Lalacheruvu, Rajahmundry, E.G.Dt.
2. Somireddy Aswin, S/o. Rambabu, Hindu, Aged 22years, House Wife, resident of Door No.68-23-2,Lalacheruve, Gandhi puram-4,Rajahmundry, E.G.Dt. **...Petitioners**
And
Somireddy Rambabu, S/o. Ramana, Hindu, Aged 25years, Coolie, resident of Door No.2-178, Doragari Thota, Muramanda Village, Kadiyam Mandal, E.G.Dt.A.P **...Respondent**
పై నంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 23-12-2025 సంగరం తేదీ ఉదయం 10.30నిగలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
పి.నందకిషోర్
రాజమండ్రి అడ్వకేట్
ది.13-12-2025 రాజమండ్రి

వేలం ప్రకటన
మహారాజశ్రీ రాజమహేంద్రవరం 1వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)వారి కోర్టులో
Final Decree Petition No. 16/19
I.A. No. 835/2019
O.S. No. 799/2011
Between:
Yeluri Seetharama Swamy, S/o. late Sarveswara Rao, Rajamahendravaram.
...Petitioner/ Plaintiff
AND
Yeluri Veerabhadra Satyanarayana, S/o. late Sarveswara Rao, Rajamahendravaram, and 4 Others
...Respondents/ Defendants
యీ దిగువ షెడ్యూలు దాఖలా Final Decree Petition Schedule స్థిరాస్తి **దివి. 05-01-2026వ తేదీ ఉదయం గం|| 10.30** లగాయితు పై కోర్టులో శ్రీ కోర్టు వారిచే యిస్తిహారు షరతులకు లోబడి వేలం వేయబడును. వేలం పాట వివరములు మొదలగు సంజాయిషీ కావలసిన వారు పిటీషనరు/ వాది తరపు అడ్వకేటు గారి ఆఫీసు నందు తెలుసుకొనవచ్చును.
FINAL DECREE PETITION SCHEDULE
East Godavari District, Rajamahendravaram Municipal Corporation, Rajamahendravaram District Registry, Jupudivari Street, T.Nagar, building Door No. 7-21-7 bounded by:
EAST: Public Street. **SOUTH:** Lane. **WEST:** Building of Rayaprolu Ramana Murthy. **NORTH:** Property of Bandaru Bhagavathi.
Petitioner/ Plaintiff:
Value: Rs. 20,00,000/-
Respondents/Defendants Value: Not given
SRO Value: Rs. 52,49,494/-
సిహెచ్.ప్రభాకరరావు
రాజమహేంద్రవరం DHr తరపు అడ్వకేటు
13-12-2025 దానవాయిపేట,రాజమండ్రి

CHANGE OF NAME

I **RAVI JAYANTI KUMARI** W/o Ravi prasant kumar Resident of Door no 3-63, Antarvedipalem sakhinetipalli Village & Mandal, Dr B.R. Ambedkar konaseema District, A.P.Have changed my name from **NALLI JAYANTI KUMAR** (old name) to **RAVI JAYANTI KUMARI** (new name). Hence after all my documents (passport.....etc)and correspondence will continue with my new name **RAVI JAYANTI KUMARI.**

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No.60/2011 O.S.No.81/2005
Between:-
Kotak Mahindra Bank, Kakinada, rep.by. it'sManager ...DHR/వాది
Vs
Jampana Suryanarayana Raju & వగైరాలు
JDR's/ప్రతివాదులు
పై నెంబరు డిక్రీ ప్రకారం వాది/ Dhr's కు సదరు పైన చెప్పిన Jdr's వల్ల రావలసిన డిక్రీ బాకీ మొత్తమును రాబట్టుకొనుటకు రెస్పాండెడ్స్/Jdr's తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-12-2025వ** తేదీన **ఉదయం10:30గంటల** లగాయతు వేలం వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి 1/4వ వంతు దరావత్తు సొమ్ముతో వేలం పాట పాడుకొనవచ్చును. వివరములకు Dhr/వాది గారి ప్లీడరును గాని శ్రీ కోర్టు వారి అమీనాని గానీ సంప్రదించి పాట షరతులను తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్తి వివరం
పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం సబ్ రిజిస్ట్రీ, ఐ.పోలవరం మండలం, కొమరగిరి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం
Item 2) R.S.No.167/6 పురా ఎ 0.84 సెంట్లు
Item 3) R.S.No.167/9 పురా ఎ 0.19 సెంట్లు
DHR Value 2 Items వెరసి రు.4,00,000/-
అమీనా విలువ:2 Items వెరసి రు.38,00,000/-
కళా వెంకట్రావు
అమలాపురం DHR తరపుఅడ్వకేట్,అమలాపురం
12-12-2025 సెల్: 9440147955

వేలం ప్రకటన
మహారాజశ్రీ అమలాపురం గౌరవ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో
E.P.No.61/2011 O.S.No.82/2005
Between:-
Kotak Mahindra Bank, Kakinada, rep.by. it'sManager ...DHR/వాది
Vs
పెనుమత్స సత్యనారాయణ రాజు & వగైరాలు
JDR's/ప్రతివాదులు
పై నెంబరు డిక్రీ ప్రకారం వాది/ Dhr's కు సదరు పైన చెప్పిన Jdr's వల్ల రావలసిన డిక్రీ బాకీ మొత్తమును రాబట్టుకొను టకు రెస్పాండెడ్స్/Jdr's తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-12-2025వ** తేదీన **ఉదయం10:30గంటల** లగాయతు వేలం వేయబడును. కావున ఆసక్తి గల పాటదారులు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి 1/4వ వంతు దరావత్తు సొమ్ముతో వేలం పాట పాడుకొనవచ్చును. వివరములకు Dhr/వాది గారి ప్లీడరును గాని శ్రీ కోర్టు వారి అమీనాని గానీ సంప్రదించి పాట షరతులను తెలుసుకొనవచ్చును.
వేలం ఆస్తి వివరం
పూర్వపు తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, పశువుల్లంక గ్రామం తాలూకు జిరాయితీ పల్లం ఆర్ ఎస్ నెం.33/1A లో పురా ఎ1.90 సెంట్లు
DHR Value: రు.4,00,000/-
అమీనా విలువ:రు.38,00,000/-
కళా వెంకట్రావు
అమలాపురం DHR తరపుఅడ్వకేట్,అమలాపురం
12-12-2025 సెల్: 9440147955

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.14/2019 ఇన్ ఓ.ఎస్.నెం.56/2014
బిట్విన్.
పెన్మత్స గోపాలకృష్ణంరాజు **...డి.హెచ్.ఆర్**
మరియు
గొట్టుముక్కల వీరభద్రరాజు(డైడ్) మరియు3అదర్స్
...జె.డి.ఆర్స్
2. గొట్టుముక్కల సూర్యభాస్కరం, భర్త: లేటు వీరభద్రరాజు,ఇం.నెం.3-147/1, చిలుకూరు, మొయినాబాద్ మండలం, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ప్రస్తుతం రెడ్డివారితోట టి.కొత్తపల్లి, ఐపోలవరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
4. గొట్టుముక్కల మురళి ప్రసాదరాజు,తండ్రి:లేటు వీరభద్రరాజు, రెడ్డివారితోట, టి.కొత్తపల్లి, ఐ. పోలవరం మండలం, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
...జె.డి.ఆర్స్2,4
ఈ నంబరు డిక్రి బాకీ వసూలు నిమిత్తం ప్రస్తుతం మీ ఇరువురి మరియు 3వ జె.డి.ఆర్ గొట్టుముక్కల రామ సుబ్రహ్మణ్య వర్మ గారి చేతుల్లో ఉన్న లేటు గొట్టుముక్కల వీరభద్రరాజు గారి ఎస్టేట్ అయిన ఇపి షెడ్యూలు ఆస్తిని వేలం వేయించుమని దాఖలు చేసిన పై నంబరు ఇ.పి లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకోనందున కోర్టు వారు పేపరు పబ్లికేషను ద్వారా నోటీసులు ఆర్డరు వేసినారు. సదరు ఇపి వాయిదా **ది.23-12-2025** అయి ఉన్నది. కావున సదరు తేదీని పై కోర్టు వారి ఎదుట ఉదయం **గం.10.30లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో సదరు ఇ.పి మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
శ్రీ ఎన్.వి.కె.శర్మ
అడ్వకేట్, అమలాపురం
సెల్.9849142007, 9849276623

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.No.12/2025
Between:-
చిట్లు సాయిబాబు **...వాది**
మరియు
చిట్లు వెంకట నాగ వర ప్రసాద్ వగైరా
...ప్రతివాదులు
టు.
7వ మరియు 8వ ప్రతివాదులు
7. శ్రీమతి కామన సరిత, W/o. వీర వెంకట రామారావు, వయస్సు 47 సంవత్సరాలు, గృహిణి, D.No. 84-8-7, శ్రీ పద్మావతి నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా
8. కామన వీర వెంకట రామారావు, S/o. సూర్య నారాయణ, వయస్సు 52 సంవత్సరాలు, ఉద్యోగి, D.No. 84-8-7, శ్రీ పద్మావతి నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా...
పై నెంబరు దావాలో O.S.12/2025 లో దావా సంగతులు తెలియజేయు నిమిత్తం 7వ మరియు 8వ ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు దావాసమనులు పంపినప్పటికీ సదరు 7వ మరియు 8వ ప్రతివాదులు బుద్ధి పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా O.S. 12/2025 లో దావా సంగతులు తెలియజేయడమైనది మరియు I.A. No. 1014/2025 in O.S. 12/2025 లో పిటిషన్ సంగతులు తెలియజేయు నిమిత్తం 7వ మరియు 8వ రెస్పాండెంట్స్ /ప్రతివాదులకు శ్రీ కోర్టు వారి ద్వారాను మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికీ సదరు 7వ మరియు 8వ రెస్పాండెంట్స్/ప్రతివాదులు బుద్ధి పూర్వకముగా avoid చేయుచున్న కారణంగా శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వారా O.S.12/2025 లో దావా సంగతులు మరియు I.A.No.1014/2025 in O.S. 12/2025 పిటిషన్‌లో సంగతులు తెలియజేయడమైనది. మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది. 22-12-2025 వ తేదిన ఉదయం 10-30నిIIలకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చు కోవచ్చును. లేనియెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా 22-12-2025
అత్మూరి సత్యనారాయణ
అడ్వకేట్
కొవ్వూరు కొవ్వూరు
ది.08-12-2025 సెల్.9849847197

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No. 618/2025
Between:-
Kornani Manga **...Plaintiff**
and
Kinthada Durga and another
...Defendants
To.
Defendant 1.
Kinthada Durga W/o.Srinu, aged 42years, R/o.D.No.2-168, S.C.Colony, Vakalapudi, Kakinada Rural Mandal, Kakinada District.
పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.23-12-2025సం||రం** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం||10.30 ని||లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
NAKKINA MALLIKARJUNA RAO
ADVOCATE, KAKINADA
Cell.9848913888

మహారాజశ్రీ రామచంద్రపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 284/2024
Between :
శివ పార్వతి ట్రేడర్స్,
ప్రతినిధి దాని మేనేజింగ్ పార్టనర్ సోమసాని బాలకృష్ణ, S/o. కొండలరావు, 31 సంIIలు, హిందూ, కేబుల్ వ్యాపారం, R/o. డో.నెం.4-69, చిన్న తాళ్లపొలం గ్రామం, రామచంద్రపురం మండలం, రామచంద్రపురం J.C.J.C. ...వాది
మరియు
పప్పొప్పుల సత్యకళ,
W/o. దుర్గాప్రసాద్ 42 సంIIలు, హిందూ, వ్యాపారం, R/o. డో.నెం.9-15/34, మార్కెట్ సెంటర్, వేళంగి గ్రామం, కరప మండలం, కాకినాడ జిల్లా, కాకినాడ J.C.J.C.
...ప్రతివాది
పై నెంబరు దావా నందు ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 23-12-2025** వాయిదా అయ్యి ఉన్నది. కావున మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 ని||లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు కాబడి మీ సంజాయిషీని తెలియజేసుకోవలెను. లేనిచో సదరు దావా ను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.
// శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి //
కముజు సూర్యనారాయణ
వాది తరపు అడ్వకేట్
రామచంద్రపురం. సెల్: 98493 79828
డా|| బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.
తేది: 13-12-2025

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, KAKINADA
O.S.No.56 / 2025
Between:
Talla Veera Venkata Satyanarayana ...Plaintiff
and
M/s. Krupay Trade Pipes Pvt. Ltd. and others
...Defendants
To: Defendants:
D1: Krupay Trade Pipes Pvt. Ltd., rep. by Managing Director, 3 Latif House, Ground Floor 250, Sant Tukaram Road, Carnac Bunder, Outside Masjid (East) Station, First Bridge, Mumbai - 400 009.
D2: Pradeep Rajnikant Shah, S/o. Rajnikant Manharlal Shah, Director M/s. Krupay Trade Pipes Pvt. Ltd., 3 Latif House, Ground Floor 250, Sant Tukaram Road, Carnac Bunder, Outside Masjid (East) Station, First Bridge, Mumbai - 400 009.
D3: Ramila Shah, W/o. Pradeep Rajnikant Shah, M/s. Krupay Trade Pipes Pvt. Ltd., 3 Latif House, Ground Floor 250, Sant Tukaram Road, Carnac Bunder, Outside Masjid (East) Station, First Bridge, Mumbai - 400 009.
పై నెంబరు దావాలో D1 to D3లకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు ప్రతివాదులకు Substitute Service Order నోటీసులు అమలు నిమిత్తం సదరు ప్రతివాదులకు ది.22-12-2025 సం||రం తేదీకి వాయిదా వేసినది. సదరు వాయిదా రోజున ఉదయం గం|| 10.30 ని||లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
G.S.ప్రభాకరరావు
G.V.లక్ష్మి, K.సాయిరామ కృష్ణ
అడ్వకేట్స్, డో.నెం.67-1-43/3, అశోక్ నగర్, కాకినాడ, సెల్: 9441712729

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.181/2025
Between:-
కర్రి సత్యగురునారాయణరెడ్డి ...వాది
మరియు
మల్లిడి గంగాభవాని వగైరా ...ప్రతివాదు
టు.
డి5. తేతలి సరోజిని భర్త శ్రీ నాగిరెడ్డి, వయస్సు 55సం||లు, డోర్‌నెం.69-31-19/3. ఆనాల ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్, ఆర్.టి.ఒ.ఆఫీసు రోడ్, గాంధీపురం4,రాజమండ్రి.
పై నెంబరులో 5వ ప్రతివాది అయిన మీకోసం కోర్టు వారు ఎన్నిసార్లు సమన్సు జారీ చేసినప్పటికీ అమలు కానందున పై నెంబరు దావా గ్రంధముది.02-01-2026 వ తేదీన వాయిదా అయివున్నందున **ది.02-01-2026వ** తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం **10.30ని||లకు** స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలున్నయెడల తెలియపర్చవలెను లేని ఎడల పరోక్షమందు తీర్మానించబడును.
S.V.V.సత్యనారాయణ రెడ్డి
అనపర్తి అడ్వకేట్&నోటరి
ది.13-12-2025 అనపర్తి,సెల్.9849621028

SUMMONS
(Substitute service under order V rule 20 CPC as per orders of the Hon'ble Court)
IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KAKINADA
A.S.No.182/2024
Between :
Paruchuri Krishnakanth
(Represented by his GPA Holder Paruchuri Venkateswar rao)
..Appellant
and
1) Thota Venkata Ramana Kumar
2) Seeni Hema ...Respondents
To,
Thota Venkata Ramana Kumar, S/o. Govinda Rao, aged 56 years, Business, R/o. Door No.10-5-54/2, Opp. Andhra Bank, Ramaraopeta, Kakinada, Kakinada District.
(Respondent No.1)
That as per the orders of the Hon'ble Court Notice is hereby Published that you shall appear before the Hon'ble Court on **19-01-2026** either in person or through your advocate at **10.30 A.M,** if you fail to appear the matter will be heard and decided by the Hon'ble Court as per Law. Hence this substitute service of appeal notice, published as per the orders of the Hon'ble Court dated:09-12-2025.
BATCHU RAJESH, Advocate
#25-6-37/A, Ganjamvari Street, KAKINADA. Cell: 9848945055

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
IA.No.51/2024, IA.No.52/2024
IA.No.53/2024,AS.No.80/2018
Between:-
శ్రీ నక్కన సూర్యారావు ...పిటిషనరు
మరియు
ద్వారా సత్యనారాయణ(డైడ్) వగైరాలు
...రెస్పాండెంట్స్
R6. శ్రీమతి వారణాశి వెంకట సూర్యప్రభ, W/o.శ్రీహరిబాబు, SBH కాలనీ, డోర్‌నెం. 16-2-751/48, హైదరాబాద్
R7. ద్వారా వెంకటరత్నం, S/o. (లేటు)సత్యనారాయణ,ప్లాట్‌నెం. 204, వెంకటేశ్వరా కాలనీ, నెల్లూరు టౌన్ నెల్లూరుజిల్లా.
R8. ద్వారా శ్రీనివాస్ S/o. (లేటు)సత్యనారాయణ,డోర్‌నెం. 5-72, వాడపల్లి విలేజ్ కొవ్వూరు మండలం కొవ్వూరు.
R11. నీలం లక్ష్మీ నారాయణమ్మ, D/o.(లేటు) ద్వారా సత్యనారాయణ, 4-17/30, మిలటరీ కోలనీ, తాడేపల్లిగూడెం.
ఈ నెంబరు అప్పీలు (గ్రంధంలో IA 51/2024, IA 53/2024, IA 53/2024, పిటిషన్‌లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను, రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపించినను మీరు తీసుకొనకుండా ఎవైడ్ చేయుచున్నందున మీరు **19-12-2025** వ తేదీన ఉదయం **10.30 ని||లకు** శ్రీకోర్టువారి ఎదుట హాజరు అయి లేనియెడల మీ తరుపున అడ్వకేట్ గారి ద్వారాను మీ ఆక్షేపణలు తెలియచేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడును.
G.S.S.Muralimohan
G.Alivelu
కొవ్వూరు అడ్వకేట్స్
9-12-2025 రాజమండ్రి